ఘనంగా ఉగాది సంబరాలు

జిల్లా వ్యాప్తంగా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు ఉదయం ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పురోహితులు ఆలయాల వద్ద కొత్త కుండల్లో షడ్రుచులతో చేసిన పచ్చడను దేవుడికి నైవేద్యం పెట్టి భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ఒకరికి ఒకరికొకరు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


కొడిపల్లి(నర్సాపూర్): సదాశివపల్లిలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితుడు


నర్సాపూర్ రూరల్: లక్ష్మీనారాయణ స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు


అల్లాదుర్గం మార్కండేయ ఆలయంలో ..


టేక్మాల్(మెదక్): కుసంగిలో..


వెల్దుర్తి(తూప్రాన్): పంచాంగం వింటున్న ప్రజలు


నిజాంపేట(మెదక్): కల్వకుంటలో..


పాపన్నపేట(మెదక్): బండ్ల ఊరేగింపు


చేగుంట హనుమాన్ దేవాలయంలో ..


పెద్దశంకరంపేట రామాలయంలో..


నర్సాపూర్ రూరల్: పంచాంగం వింటున్న ప్రజలు


చిన్నశంకరంపేట(మెదక్): శేరిపల్లిలో ..


కొడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో..


కొడిపల్లి(నర్సాపూర్): కుకుట్లపల్లిలో..


రేగోడ్(మెదక్): పంచాంగం వింటున్న ప్రజలు


శివ్వంపేటలో..


తూప్రాన్‌లో పంచాంగ శ్రవణం వింటున్న ప్రజలు


చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో..


మనోహరాబాద్ హనుమాన్ ఆలయంలో..

క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


వెల్మకన్నలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో మంగళవారం ఉగాది సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, మాజీ సర్పంచ్ రాజేందర్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన కుమ్మరి వెంకయ్య జ్ఞాపకార్థం అతని కొడుకు సతీష్‌కుమార్ కొన్నేళ్లుగా ఉగాది పండగరోజు నుంచి మూడు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తూ బహుమతులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, గ్రామస్తులు రాకేశ్, రవిసాగర్, క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు అండగా బీఆర్ఎస్


మాట్లాడుతున్న రామాగౌడ్

కౌడిపల్లి(నర్సాపూర్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సార రామాగౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన కొడిపల్లిలో మాట్లాడుతూ.. నర్సాపూర్‌లో జరిగిన బీఆర్ఎస్ సమావేశానికి వెళ్తున్న నాగ్సాన్‌పల్లి వద్ద ప్రమాదంలో గాయపడిన కాశబోయిన వెంకటయ్యతోపాటు మరో అయిదుగురిని హైదరాబాద్ నారాయణ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు చెప్పారు. ఆదేరోజు రాత్రి ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి బాధితులను పరామర్శించి మెరుగైన చికిత్స చేసేలా డాక్టర్‌తో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కిషోర్‌గౌడ్, జీవన్‌గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించండి


క్యాలెండర్లను పంపిణీ చేస్తున్న కాశీనాథ్

మెదక్‌జోన్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని 150,154 బూత్‌ల్లో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఉగాది నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నితీశ్‌కుమార్, దివ్య శ్రీనివాస్, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

రోడ్ల మీద ధాన్యం ఆరబెడితే చర్యలు తప్పవు

నర్సాపూర్ రూరల్: రోడ్లమీద ధాన్యం అరబెడితే కఠిన చర్యలు తప్పవని నర్సాపూర్ ఎస్ఐ పుష్పరాజ్ రైతులను హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఖాళీ ప్రదేశాలను ఎంచుకొని ఆరబెట్టుకోవాలని సూచించారు. రోడ్లమీద ధాన్యం ఆరబెట్టడంతో పాటు కుప్పలు ఉంచడంతో అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడడంతో పాటు కొంతమంది అంగవైకల్యం పాలవుతున్నారని తెలిపారు.

ముస్లింలకు దుస్తుల పంపిణీ


దుస్తులు అందిస్తున్న జెడ్పీటీసీ

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లింలకు జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా మంగళవారం దుస్తులు అందజేశారు. మగ్దుంపూర్, గంగాయిపల్లి తదితర గ్రామాలకు చెందిన ముస్లిం కుటుంబాలకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పవన్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, దేవేందర్‌గౌడ్, పైనం యాదగిరి, భిక్షపతి, తదితరులు ఉన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

తూప్రాన్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం అంతంపల్లికి చెందిన గొల్కొండ నర్సింహరెడ్డి(48) బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఎల్లమ్మకు ప్రత్యేక అలంకరణ


రథాన్ని ఊరేగిస్తున్న భక్తులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం రేణుకా ఎల్లమ్మకు గౌడ సంఘం సభ్యులు పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ మేరకు ఉగాది పురస్కరించుకొని సాయంత్రం రథాన్ని గ్రామంలో వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి రఘునందన్‌రావు పూజలు


రాయగిరి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న రఘునందన్‌రావు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో శ్రీరాయగరి వేంకటేశ్వర స్వామి జాతర కొనసాగుతోంది. ఈ సందర్భంగా మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు స్వామివారిని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మురళీయాదవ్, వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు రాకేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాకేశ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న రఘునందన్ రావు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులో మల్లన్న జాతరలో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు మల్లన్నను దర్శించుకున్నారు. మంగళవారం ఉగాదిని పురస్కరించుకొని చల్మెడ గ్రామంలో మల్లన్నను, ఎల్లమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ్ కుమార్, చంద్రశేఖర్, చంద్రం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్ విజయం ఖాయం

తొగుట(దుబ్బాక): మెదక్ బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ కోరారు. రఘునందన్‌రావు ఫొటో ఉన్న క్యాలండర్లను కాన్గల్‌లో పంపిణీ చేశారు.

తండాల్లో తాగునీటి కష్టాలు


టేక్మాల్(మెదక్):తండాలో నీటికోసం బిందెలు నిల్చున్న తాండావాసులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని టిక్యాదేవమ్మగూడం పంచాయతీ సామ్య తండాకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని తండా వాసులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో సమీప వ్యవసాయ బోరుబావులు, రోడ్డు పనులు చేస్తున్న వాటర్ ట్యాంకర్ నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తండాకు భగీరథ నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం గురించి పంచాయతీ కార్యదర్శి ఆలీ దృష్టికి తీసుకెళ్లగా.. రెండు రోజుల క్రితం బోరపట్ల నుంచి భగీరథ నీరు రాలేదని సోమవారం నుంచి నీటి సరఫరా ప్రారంభం అయిందని చెప్పారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని సర్మన్ కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని బర్రెంకల్‌కుంట తండాలో తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. వేసవి కారణంగా తండాలోని బోర్లలో నీరు సరిగ్గా రావడం లేదని, మిషన్ భగీరథ నీరు సరిగ్గా సరఫరా కాకపోవడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లాల ద్వారా నీరు దారలా కారుతున్నాయని, బిందెలు సైతం నిండలేకపోతున్నాయన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలను గురించి పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని చెప్పారు. నీటికోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. వేసవిలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు అధికారులు, నాయకులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


శివ్వంపేట(నర్సాపూర్): వాటర్ ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న తండా వాసులు

పోలీస్ కవాతు


నార్లాపూర్‌లో కవాతు చేస్తున్న పోలీసులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నార్లాపూర్, నస్కల్ గ్రామాల్లో మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఆర్పీఫ్ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఓటు హక్కును శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు భయానికి, అందోళనకు, ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది సోహెల్, బన్సిలాల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న జాతర

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న జాతర ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు మల్లన్న ఆలయం వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు మల్లన్న కథను వినిపించారు. స్వామివారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

వైభవంగా ఎడ్లబండ్ల ఊరేగింపు


పెద్దశంకరంపేటలో దుర్గమ్మ ఆలయం వద్ద ఎడ్లబండ్ల ఊరేగింపు


కొల్చారం (నర్సాపూర్): బండ్ల ఊరేగింపు


టేక్మాల్(మెదక్): బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పెద్దశంకరంపేటతో పాటు జూకల్ తదితర గ్రామాల్లో ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ, ముత్యాలమ్మ జాతర

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేటలో మంగళవారం పోచమ్మ, ముత్యాలమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం రెండు ఆలయాల వద్దకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలతో పాటు అమ్మవార్లకు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. బండ్లను ఊరేగించారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర, పల్వంచ గ్రామాల శివారులోని దుబ్బగట్టు వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదిన సందర్భంగా స్వామివారికి బండ్లను ఊరేగించారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం**



తూప్రాన్: వేసవి కాలంలో చలి వేంద్రం ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద డ్రైవర్స్-ఓనర్స్ అసోసియేషన్ ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కృష్ణ, రవీందర్‌గుప్తా, నర్సోజీ, పూర్ణరాజు, నాగరాజుగౌడ్, సురేశ్‌గౌడ్, జయరాంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

◆ **షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం**

కొల్చారం(నర్సాపూర్): షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన మండలంలోని సంగాయిపేట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన తొంగని సత్యం స్లాబ్‌పై ఉన్న 33/11 కేవీ విద్యుత్ లైన్ గాలితో ఇనుప రాడ్డు విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో షార్ట్ సర్క్యూట్‌తో కావడంతో ఇంట్లోని విద్యుత్ ఉపకరణాలతో పాటు టీవీ, ఇతర వస్తువులు కాలిపోయినట్లు బాధితుడు తెలిపాడు. స్లాబ్ పై కప్పు సైతం పెచ్చులూడి పడింది. ఇంటి పై నుంచి విద్యుత్ తీగలను మార్చాలని పలుమార్లు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని బాధితుడు వాపోయాడు.

ప్రతీ ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ కార్యావాహ నాగభూషణం అన్నారు. మంగళవారం సరస్వతి శిశుమందిర్‌లో నిర్వహించిన ఉగాది ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ శాఖ ద్వారా పండుగ విశిష్టతను తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, గ్రామపెద్దలు వేణుగోపాల్‌గౌడ్, కనకరాజు, రవీందర్, దశ్వంత్, మల్లేశం, పున్నయ్య, క్రాంతిలాల్, జైహిందొరెడ్డి, వీరప్ప, సీతారం, సతీష్‌గౌడ్, సర్వేశ్వర్, మధు, సంతోష్ తదితరులున్నారు.



వైభవంగా బర్మాస్వామి జాతర


బర్మాస్వామి ఉత్సవాల్లో సునీతారెడ్డి


బర్మాస్వామి జాతరలో రఘునందన్‌రావు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని పిల్లుట్లలో కొలువైన బర్మాస్వామి ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. పురోహితులు బర్మాస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి బండ్లు, బోనాల ఊరేగింపుతో పాటు రథోత్సవం నిర్వహించారు. జాతర సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రాఘునందన్‌రావు, నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజిరెడ్డి, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, వివిధ పార్టీల నాయకులు చంద్రగౌడ్, మురళీధర్‌యాదవ్, మల్లేశ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, కర్ణాకర్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, యాదగౌడ్, నర్సింహరెడ్డి, రవి, స్వామి, తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.